# రాజ్యాంగ పరిషత్ ముద్రపై ఏ జంతువు బొమ్మ ఉంటుంది?

## పోటీ పరీక్షల ప్రత్యేకం - ఇండియన్ పాలిటీ



సుంకర రమాదేవి
అసిస్టెంట్ ప్రొఫెసర్

### నమూనా ప్రశ్నలు

**1. చట్టం ముందు సమానత్వం గురించి చెప్పే ఆర్టికల్ 14 ఎక్కడ వర్తిస్తుంది?**
1) అంతరిక్షంలో కూడా
2) భారత భూభాగంలో మాత్రమే
3) సముద్రం, అలాగే భూమి మీద
4) పైవన్నీ సరైనవే

**2. రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ ఒకే నేరానికి రెండు సార్లు శిక్ష నుంచి రక్షణ కల్పిస్తుంది?**
1) ఆర్టికల్ 16 బి) ఆర్టికల్ 21
సి) ఆర్టికల్ 22 డి) ఆర్టికల్ 20

**3. కింది వాటిలో ఏది సరైనది.**
ఎ. భారత యూనియన్ ఒక ఫెడరల్ వ్యవస్థ.
బి. భారత్‌లో అధికార సంతులనం సమాఖ్య వైపు ఉంటుంది.
సి. భారత్ ఒక పాక్షిక సమాఖ్య
డి. భారత్ సమాఖ్య లక్షణాలు లేని ఒక యూనియన్
1) బి, సి 2) ఎ, బి 3) సి మాత్రమే 4) డి మాత్రమే

**4. లాభదాయక పదవులపై సంయుక్త పార్లమెంటరీ కమిటీలో లోక్‌సభ, రాజ్యసభల నుంచి ఎంత మంది సభ్యులు ఉంటారు?**
1) 15, 10 2) 10, 10 3) 10, 5 4) 5, 5

**5. కింది వాటిలో ఏ వనరులను భారత సంచిత నిధిలో జమ చేస్తారు?**
1) కేంద్ర పన్నులు మాత్రమే
2) కేంద్రం, రాష్ట్రాలు సమర్పించే మొత్తాలు
3) ప్రజా డిపాజిట్లు మాత్రమే
4) అన్ని రాబడులు, అప్పుగా తీసుకొన్న ధనం, ఇచ్చిన అప్పుల తిరిగి చెల్లింపులు

**6. పౌష్ఠిక, జీవన స్థాయిని పెంచడం, ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడం రాజ్య బాధ్యత అని తెలిపే ఆర్టికల్?**
1) ఆర్టికల్ 46 2) ఆర్టికల్ 47
3) ఆర్టికల్ 48 4) ఆర్టికల్ 45

**7. యువ న్యాయవాదుల సంఘం కేసులో అత్యున్నత న్యాయస్థానం 2016లో ఇచ్చిన తీర్పులో కొన్ని సున్నితమైన విషయాల్లో తప్పించి మిగిలిన అన్ని కేసులలో ఎఫ్ఐఆర్ కాపీలను ఏం చేయాలని పేర్కొంది?**
1) రిజిస్టర్ చేసిన 24 గంటలలోపు వ్యక్తికి కాని, బంధువులకు కాని అందజేయాలి.
2) రిజిస్టర్ చేసిన 24 గంటలలోపు పోలీస్ వెబ్‌సైట్/రాష్ట్ర వెబ్‌సైట్‌లో ఉంచాలి.
3) రిజిస్టర్ చేసిన 24 గంటలలోపు కోర్టులో ఫైల్ చేయాలి.
4) కోర్టు అనుమతి లేనిదే ఎవరికీ చూపకూడదు/తెలియపరచకూడదు.

**8. కిందివారిలో ఎవరు కేంద్ర కార్యనిర్వాహకవర్గంలో భాగం కాదు?**
1) రాష్ట్రపతి 2) లోక్‌సభ స్పీకర్
3) ఉపరాష్ట్రపతి 4) కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్

**9. పెళ్లిళ్లకు హాజరయ్యే అతిథుల సంఖ్యను పరిమితం చేస్తూ 2017లో ఏ రాష్ట్ర ప్రభుత్వం అతిథి నియంత్రణ ఆదేశాలను జారీ చేసింది?**
1) మహారాష్ట్ర 2) రాజస్థాన్
3) హర్యాన 4) జమ్మూకశ్మీర్

**10. ఏ అంశాలపై రాష్ట్రపతిని అభిశంసించవచ్చు?**
1) అవినీతి 2) అనుచిత ప్రవర్తన
3) రాజ్యాంగ ఉల్లంఘన 4) పైవన్నీ

**11. కిందివాటిలో దేనికి రాజ్యసభలో ప్రాతినిధ్యం లేదు?**
1) లక్షద్వీప్ 2) ఢిల్లీ 3) పాండిచ్చేరి 4) ఏదీకాదు

**12. ఆదేశిక సూత్రాల లక్ష్యం దేనిని స్థాపించడం.**
1) స్వేచ్ఛా రాజ్యం 2) పెట్టుబడిదారి రాజ్యం
3) సంక్షేమ రాజ్యం 4) సోషలిస్ట్ రాజ్యం

**13. కింది వాటిలో ఏది 'అంటరానితనాన్ని' నిర్వచిస్తుంది?**
1) 23వ ఆర్టికల్ 2) 17వ ఆర్టికల్
3) పౌరహక్కుల పరిరక్షణ చట్టం, 1955 4) ఏదీకాదు

**14. ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళికలకు సంబంధించి ప్రణాళిక రచన, కేటాయింపు, వినియోగాల గురించి చట్టం చేసిన మొదటి రాష్ట్రం ఏది?**
1) కేరళ 2) పశ్చిమ బెంగాల్
3) త్రిపుర 4) ఆంధ్రప్రదేశ్

**15. సర్వోన్నత న్యాయస్థాన, ఉన్నత న్యాయస్థాన న్యాయమూర్తుల జీతాలు దేని నుంచి చెల్లిస్తారు?**
1) సంచిత నిధి 2) ప్రత్యేక బడ్జెట్ నిధి
3) సమ్మిశ్రమ నిధి 4) ఆగంతులక నిధి

**16. షెడ్యూల్ కులాల పురోభివృద్ధి కోసం ఉద్దేశించిన ఆర్టికల్స్‌ను ఎన్ని ముఖ్య భాగాలుగా అమర్చవచ్చు?**
1) 3 2) 4 3) 5 4) 6

**17. రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ సార్వజనిక హిందూ మత సంస్థలన్నిటిలోని అన్ని తరగతులు, వర్గాలకు ప్రవేశం కల్పించాలని ఆదేశించింది?**
1) ఆర్టికల్ 28 2) ఆర్టికల్ 27
3) ఆర్టికల్ 26 4) ఆర్టికల్ 25



@Venkey99

**18. కింది వాటిలో ఏది సరైనది?**
1. సాధారణ తరగతికి చెందిన ఉద్యోగుల కంటే ముందుగా రిజర్వేషన్ ద్వారా పదోన్నతి పొందిన షెడ్యూల్డ్ కులాలు, తెగల ఉద్యోగులు, పదోన్నతి ద్వారా పొందిన స్కేల్/పోస్ట్‌లలో సంబంధిత సాధారణ తరగతి ఉద్యోగుల కంటే సీనియర్‌గా పరిగణిస్తారు.
2. సీనియారిటీ ప్రవేశ స్థాయిలోనే నిర్ధారణ అవుతుంది. కాబట్టి పదోన్నతి సమయంతో సంబంధం లేకుండా ఒక సీనియర్ ఎల్లప్పుడూ సీనియర్‌గానే ఉంటాడు.
1) 1 సరైనది 2 తప్పు 2) 1 తప్పు 2 సరైనది
3) రిజర్వేషన్ విధానం శాఖ నుంచి శాఖకు మారుతుంది
4) రిజర్వేషన్ విధానం రాష్ట్రం నుంచి రాష్ట్రానికి మారుతుంది

**19. రాజ్యాంగ పరిషత్ ముద్రపై ఏ జంతువు బొమ్మ ఉంటుంది?**
1) నెమలి 2) హంస 3) సింహం 4) ఏనుగు

**20. షెడ్యూల్డ్ తెగల(ఎస్టీ) ఆర్థిక భద్రత కోసం రాజ్యాంగం కల్పించిన ఏర్పాట్లలో కిందివాటిలో ఒకటి?**
1) షెడ్యూల్డ్ తెగల విద్యార్థి విదేశాల్లో విద్యను అభ్యసించడానికి ఉపకార వేతనాలు
2) ఎస్టీ జనాభాకు వైద్య సదుపాయాలు
3) 5, 6 షెడ్యూల్‌లలో పేర్కొన్న నిర్ధారిత రాష్ట్రాలకు గ్రాంట్స్-ఇన్-ఎయిడ్
4) అన్నీ సరైనవే

**21. షెడ్యూల్డ్ తెగల జాతీయ కమిషన్‌ను దేని ద్వారా ఏర్పాటు చేశారు?**
1) ప్రభుత్వ ఉత్తర్వు 2) మంత్రిమండలి తీర్మానం
3) చట్టం 4) రాజ్యాంగ సవరణ

**22. ఒక తెగను షెడ్యూల్డ్ తెగల జాబితాలో చేర్చాలంటే ఇతరులతోపాటు కిందివారిలో ఎవరి అంగీకారం ఉండాలి?**
1) సర్వోన్నత న్యాయస్థానం
2) సంబంధిత రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం
3) భారత రిజిస్ట్రార్ జనరల్
4) ఆంత్రోపాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా

**23. షెడ్యూల్డ్ తెగల జాతీయ కమిషన్, వైస్ ఛైర్మన్, సభ్యుల పదవీకాలం?**
1) రెండు సంవత్సరాలు 2) మూడు సంవత్సరాలు
3) అయిదు సంవత్సరాలు 4) ఆరు సంవత్సరాలు

**24. ప్రాణం, స్వేచ్ఛ ప్రమాదంలో పడిన ఒక వ్యక్తి సమాచారం కోసం దరఖాస్తు చేస్తే ఎంత కాలవ్యవధిలో ప్రజా సమాచార అధికారి సమాచారాన్ని అతడికి అందజేయాలి?**
1) 24 గంటలు 2) 48 గంటలు
3) 72 గంటలు 4) ఒక వారం

**25. రాజ్యాంగ పరిషత్‌కు అధ్యక్షుడిగా ఎవరు ఎన్నికయ్యారు?**
1) డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్
2) డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్
3) డాక్టర్ సచ్చిదానంద సిన్హా
4) జవహర్‌లాల్ నెహ్రూ

**26. కేంద్రాన్ని వర్ణించడానికి రాజ్యాంగం ఏ పదాన్ని ఉపయోగిస్తుంది?**
1) యూనియన్ 2) కేంద్రం 3) కేంద్ర ప్రభుత్వం
4) కేంద్రం, కేంద్రపాలిత ప్రాంతాలు

**27. భారత గణతంత్ర రాజ్యం ఒక...**
1) రాష్ట్రాల మధ్య ఒప్పంద ఫలితం
2) బలవంతపు చేరిక
3) భారత జనబాహుళ్య ఇచ్ఛా ప్రకటన ఫలితం
4) ఒక బ్రిటిష్ ఆధీన రాజ్యం

**28. జాతీయ మహిళ కమిషన్ ప్రస్తుత ఛైర్మన్?**
1) లలితా కుమార మంగళం 2) గిరిజా వ్యాస్
3) రేఖా శర్మ 4) సుష్మా సాహు

**29. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ పదవీకాలం?**
1) అయిదేళ్లు 2) అయిదేళ్లు, కానీ 65 సంవత్సరాలు నిండితే అయిదేళ్లు పూర్తికాకుండానే పదవీకాలం అయిపోతుంది
3) ఆరేళ్లు 4) ఆరేళ్లు, కానీ 65 సంవత్సరాలు నిండితే ఆరేళ్లు పూర్తికాకుండానే పదవీకాలం అయిపోతుంది

**30. వరకట్న నిషేధ చట్టం ప్రకారం 'వరకట్నం' అంటే ఏమిటి?**
1) నేరుగా ముట్టచెప్పిన డబ్బు లేదా నగలు లేదా భూమి
2) ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ ఇచ్చిన డబ్బు లేదా నగలు లేదా భూమి
3) ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ ఇచ్చిన ఆస్తి లేదా విలువైన సెక్యూరిటీ
4) నేరుగా ఇచ్చిన ఆస్తి లేదా విలువైన సెక్యూరిటీ

**31. ఒక వేళ లోక్‌సభ రద్దయితే?**
1) రాష్ట్రపతి స్వీయ నిర్ణయాలు తీసుకోవచ్చు
2) రాష్ట్రపతి రాజ్యసభ సలహా మేరకు వ్యవహరిస్తారు
3) భారత ప్రధాన న్యాయమూర్తి సలహా మేరకు రాష్ట్రపతి వ్యవహరిస్తారు
4) మంత్రిమండలి సలహా మేరకు రాష్ట్రపతి వ్యవహరిస్తారు

**32. వెట్టిచారికి పునరావాస పథకం-2016 కింద అతి తీవ్రమైన వివక్షకు గురైన మహిళలు లేదా పిల్లలు లేదా ట్రాన్స్‌జెండర్ వ్యక్తులకు కేంద్రం ఇచ్చే నష్ట పరిహారం?**
1) రూ.20,000 2) రూ.1,00,000
3) రూ.3,00,000 4) రూ.5,00,000

**33. షెడ్యూల్డ్ తెగలు, ఇతర సంప్రదాయ వనవాసుల(అటవీ హక్కుల గుర్తింపు) చట్టం, 2006 కింద వ్యక్తుల లేదా సమూహాల అటవీ హక్కుల స్వరూపం, పరిధులను నిర్ణయించే ప్రక్రియను ప్రారంభించే అధికారం ఎవరికి ఉంది?**
1) గ్రామ పంచాయతీ
2) మండల ప్రజా పరిషత్
3) గ్రామసభ
4) జిల్లా కలెక్టర్

**34. సతీసహగమన నిరోధక చట్టం, 1987 ప్రకారం సతి ఆచారాన్ని ప్రోత్సహించేవారికి ఎంత కాలం కారాగార శిక్ష విధిస్తారు?**
1) ఏడాది 2) మూడేళ్లు
3) అయిదేళ్లు 4) ఏడేళ్లు

**35. కింది వాటిలో జాతీయ పారిశుధ్య కార్మికుల కమిషన్ పని కానిది?**
1) పారిశుధ్య కార్మికులకు ఉపశమన సహాయ మొత్తాలను పంపిణి చేయడం
2) పారిశుధ్య కార్మికుల కోసం ఉన్న పథకాల అమలును మూల్యాంకనం చేయడం
3) పారిశుధ్య కార్మికుల ఉద్ధరణ కోసం ఉద్దేశించిన కార్యక్రమాలు అమలు కాకపోవడంపై వచ్చిన ఫిర్యాదులను విచారించడం
4) పారిశుధ్య కార్మికుల ఉద్ధరణ కోసం ఉద్దేశించిన పథకాలు అమలు కాకపోవడంపై స్వీయ ప్రేరిత చర్యలు

**36. పౌర హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం కింది వాటిలో ఏది 'అంటరానితనం' కింద నేరంగా పరిగణించరు?**
1) విక్రయదారుడు తన సాధారణంగా అమ్మే వస్తువులు విక్రయించడానికి నిరాకరించడం.
2) అందరికీ ప్రవేశం ఉన్న ప్రైవేట్ దేవాలయాల్లో ప్రవేశాన్ని నిరాకరించడం
3) జంతు కళేబరాన్ని తొలగించే పనిని చట్ట వ్యతిరేకంగా బలవంతంగా చేయించడం 4) ఏదీకాదు

**37. రాజ్యాంగం ఒక..**
1) మౌలిక చట్టం 2) ఉన్నత చట్టం
3) సాధారణ చట్టం 4) దైవదత్త చట్టం

**38. రాజ్యాంగసభ ఏ తీర్మానం, తరువాతి కాలంలో ప్రవేశికగా రూపాన్ని సంతరించుకుంది?**
1) ప్రయోజన తీర్మానం 2) రాష్ట్రాల తీర్మానం
3) లక్ష్యాల/ఉద్దేశాల తీర్మానం 4) ముసాయిదా తీర్మానం

### సమాధానాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1) 2 | 8) 2 | 15) 1 | 22) 3 | 29) 4 | 36) 4 |
| 2) 4 | 9) 4 | 16) 3 | 23) 2 | 30) 3 | 37) 1 |
| 3) 3 | 10) 3 | 17) 4 | 24) 2 | 31) 4 | 38) 3 |
| 4) 3 | 11) 1 | 18) 1 | 25) 2 | 32) 3 | |
| 5) 4 | 12) 3 | 19) 4 | 26) 1 | 33) 3 | |
| 6) 2 | 13) 4 | 20) 3 | 27) 3 | 34) 4 | |
| 7) 2 | 14) 4 | 21) 4 | 28) 3 | 35) 1 | |

## అడ్మిషన్స్

### ఐఐఎం, విశాఖపట్నం

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్(ఐఐఎం) కింది ప్రోగ్రాములో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

***ఎంబిఏ(డిజిటల్ గవర్నెన్స్ అండ్ మేనేజ్‌మెంట్)***
**కాలవ్యవధి:** 18 నెలలు
**అర్హత:** ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత
**ఎంపిక:** ఎగ్జామినేషన్, రిటెన్ ఎబిలిటి టెస్ట్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా
**దరఖాస్తు:** ఆఫ్‌లైన్
**చివరి తేదీ:** జూలై 10
**చిరునామా:** పీజీపీడీజీఎం ఆఫీస్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విశాఖపట్నం, ఏయూ క్యాంపస్, విశాఖపట్నం-530003.
**వెబ్‌సైట్:** https://www.iimv.ac.in/